**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.19.06-2018.**

# కారు ప్రమాదం కేసులో బస్ డ్రైవర్‌కు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2018 సంవత్సరంలో నమోదైన **క్రైం.నెం.109/2018 సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండకు చెందిన ఆర్‌టిసి బస్ డ్రైవర్ అయిన మడికి బాబూరావు (35)కు ది.19.06.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి రూ.500/-ల జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.9.6.18న ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో కారులో ప్రయాణిస్తుండగా లోబ్రిడ్జి వద్ద తన కారుకు ఆటోలు అడ్డుగా ఉన్నాయని కారును ఆపిన సందర్భంలో ఆర్‌టిసి బస్‌ను నడుపుతున్న డ్రైవర్ బాబూరావు తన కారును ఢీకొట్టగా తన కారు డ్యామేజ్ అయినట్లు మచిలీపట్నంకు చెందిన కన్నేటి నాగరాజు (55) అనే వ్యక్తి ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడిగా ఉన్న బాబూరావుపై నేరం రుజువు కావడంలో అతనికి ది.19.06.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---